ప్రజాశక్తి

ఆదివారం 5 జనవరి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సుందరయ్య, ఏచూరి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, మహాసభకు హాజరైన ప్రతినిధులు

మతోన్మాదాన్ని తిప్పికొడదాం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పిలుపు
- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా ప్రతినిధుల సభ ప్రారంభం

ప్రజాశక్తి-తిరువూరు

రాష్ట్రానికి మతోన్మాద ముప్పు పొంచి ఉందని, దానిని తిప్పికొట్టాలని, మత సామరస్యాన్ని కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. తిరువూరులోని సీతారాం ఏచూరి నగర్ (సంకా నరసింహారావు ఫంక్షన్ హాల్)లో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభలో రెండో రోజు శనివారం ప్రతినిధుల సభను వై.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోతున్న మతోన్మాద ప్రమాదంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రకరకాల పేర్లతో మత విద్వేషాలు రగిలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో లౌకికవాదులు ప్రజాతంత్ర వాదులు, ప్రత్యేకంగా కమ్యూనిస్టులు ప్రజాపక్షంగా ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సభ ప్రారంభానికి ముందు పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం ఆవిష్కరించారు. సభా వేదిక మీద సుందరయ్య, ఏచూరి చిత్రపటాలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబురావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు ఎస్.నాగేశ్వరరెడ్డి స్వాగత ఉపన్యాసం చేశారు. కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు సౌహార్థ సందేశం ఇచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వేదికపై సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మురళీకృష్ణ, సీనియర్ నాయకులు బి.ఆర్.తులసీరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ఆంజనేయులు, కోట కళ్యాణ్, కె.శ్రీదేవి, ఎస్.నాగమణి, ఎం.నాగేంద్రప్రసాద్, బోయి సత్యబాబు తదితరులు ఉన్నారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ మహాసభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభా ప్రాంగణం వద్ద ప్రజా ఉద్యమంలో ఉంటూ అమరులైన వారి పేర్లు, చిత్రాలతో కూడిన ఫ్లెక్సీలను ప్రదర్శించారు. 25వ జిల్లా మహాసభను గుర్తు చేస్తూ 25 పార్టీ పతాకాలతో సభా ప్రాంగణం రెపరెపలాడింది. ప్రతినిధులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా డాక్టర్ రవీంద్ర వైద్యశిబిరం నిర్వహించారు. ప్రతినిధులను ఉత్సాహపరుస్తూ ప్రజా నాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ ఆధ్వర్యంలో బుక్‌స్టాల్‌ను ఏర్పాటు చేశారు.

...వార్తలు మెయిన్, జిల్లా పేజీల్లో

బకాయిలు చెల్లించకుంటే

వైద్య సేవలు నిలిపివేస్తాం

- ఎపి స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ హెచ్చరిక

వార్త మెయిన్‌లో

సమావేశంలో పాల్గొన్న ఎపి స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ప్రతినిధులు

ప్రపంచ నాస్తిక మహాసభలు ప్రారంభం

గోరా ఆశయాలు స్ఫూర్తిదాయకం : ఎంపి

వార్త 2లో

సభలో మాట్లాడుతున్న విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

మధ్యాహ్న భోజన పథకం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి లోకేశ్

విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని, విద్యా విభాగంలో ఇబ్బందులకు అధిగమించేందుకు మార్పులు తప్పనిసరని అన్నారు.

వార్త మెయిన్‌లో

పరిశ్రమల్లో భద్రతా చర్యలు చేపట్టండి 2లో

కష్టపడి ఉన్నత లక్ష్యాలు సాధించాలి 5లో

ఆరోగ్యకర సమాజమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి కొల్లు రవీంద్ర
- కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని లేడీ యామ్థిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారి జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో 44,119 పాఠశాలల్లో 33.81 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఇప్పటికే అమలు చేస్తుండగా, నేడు 475 జూనియర్ కళాశాలల్లో 1.48 లక్షల మంది విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

అంతేకాకుండా కళాశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకుని, పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ మాట్లాడుతూ జీవితంలో కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలని, కష్టపడితే సాధించలేనిది ఏమీ ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.సుందరలక్ష్మి, ప్రముఖ నాయకులు బండి రామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, గోపు సత్యనారాయణ, డీఈవో రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పి.బి సాల్మన్‌రాజు, ఎంఈఓ దుర్గాప్రసాద్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మెటిల్డారాణి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రతా చర్యలు చేపట్టండి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శనివారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ కల్పించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో 47 రిజిస్టర్డ్ ఫ్యాక్టరీస్ ఉన్నాయని వీటిలో 44,096 మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. కొండపల్లి, జి.కొండూరు మండలం కట్టుబడిపాలెం పరిసరాలలో గెయిల్ ఇండియా, హెచ్‌పిసియల్, బీపీసీఎల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఎన్‌టిటిపిఎస్, లాంకో కొండపల్లి పవర్ ప్రాజెక్ట్ వంటి మేజర్ హజార్డ్స్ పరిశ్రమలు ఉన్నాయని, ఆయా పరిశ్రమల్లో తగిన రక్షణ, భద్రత కల్పించేందుకు, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు కాకుండా ముందుగానే రక్షణ చర్యలు తీసుకోవడం వల్ల కార్మికుల విలువైన ప్రాణాలను కాపాడగలిగిన వారవుతామన్నారు. కర్మాగారంలో ప్రమాదాలకు కారణమయ్యే చిన్న చిన్న లోపాలను యాజమాన్యం దష్టికి తీసుకువచ్చే కార్మికులకు అవార్డులను ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. కర్మాగారాల్లోనే కాకుండా నగరంలో ప్రధాన వాణిజ్య కూడళ్ళు, అపార్ట్మెంట్స్, ప్రధానకాలువలు, రిజర్వాయర్ ఉండటం వల్ల ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే ప్రాణాలను రక్షించుకునే విధంగా ఫైర్, పోలీస్ శాఖలు మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఫ్యాక్టరీల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడ పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, క్రైసిస్ గ్రూప్ సభ్యులంతా ఎప్పటికప్పుడు కర్మాగారాల్లో భద్రతా చర్యలను పరిశీలించాలన్నారు. మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్మికుల్లో, ప్రజల్లో ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన పెంపొందించాలన్నారు. ప్రాథమిక స్థాయి నుండి ముఖ్యంగా ఐటిఐ కళాశాల విద్యార్థులకు కర్మాగారాల్లో తీసుకోవలసిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ముందుగా మేజర్ హజార్డ్స్ పరిశ్రమల్లో తనిఖీలను చేయాలని, ప్రమాదాల నివారణకు ప్రోటోకాల్ ప్రకారం ఏఏ భద్రతా చర్యలు తీసుకున్నది పరిశ్రమల యాజమాన్యాలు నివేదించాలన్నారు. పారిశ్రామిక అభివద్ధి తో పాటు కార్మికుల రక్షణ కూడా ప్రధానమని, భద్రతలో పొరపాట్లకు తావు లేకుండా ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తీసుకురావాలన్నారు. సేఫ్టీ నిబంధనల ప్రకారం కచ్చితంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పరిశ్రమల యాజమాన్యాలను కలెక్టర్ ఆదేశించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడ పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒక చిన్న మానవ తప్పిదం వల్ల, కార్మికుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం రాకూడదని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ క్రైసెస్ గ్రూప్ కమిటీ కన్వీనర్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ ఎం.వి.శివకుమార్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ టి.రాజు, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఏవి శంకర్రావు, హెచ్ పిసిఎల్, బిపిసిఎల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SRINIVASA REDDY ENIMIREDDY (old name) D.No.22-83, Flat No..325, Anil Castles, Gollapudi, Vijayawada, NTR District, Andhra Pradesh-521225 My Name has been changed to ENIMIREDDY SRINIVASULA REDDY (New name) .Hereafter my name is known as ENIMIREDDY SRINIVASULA REDDY.

గమనిక

2018 సంవత్సరము పైబడిన అన్ని రకాల రిపోర్టులు తొలగించటం జరుగుచున్నది. కావున 2018 సంవత్సరం ముందు రిపోర్టులు కావల్సిన వారు వారంరోజుల లోగా హాస్పిటల్ కార్యాలయం నందు సంప్రదించగలరు. తదుపరి సంప్రదించిన యెడల హాస్పిటల్ యాజమాన్యంకు ఎటువంటి బాధ్యత వహించదని తెలియజేయటమైనది.

ANU HOSPITALS
Kovelamudivari St., Suryaraopet, VIJAYAWADA-520 002

అను హాస్పిటల్స్
సూర్యారావుపేట,
కోవెలమూడి వారి వీధి,
విజయవాడ - 520002.

15 నుండి సర్వీస్ ప్రొవైడర్లకు ఉచిత నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని రకరకాల సర్వీస్ ప్రొవైడర్లను గుర్తించి వారికి నైపుణ్య సాంకేతిక శిక్షణ ఇచ్చేందుకు ఐవి ప్యాలెస్‌లో శుక్ర, శనివారాల్లో 700 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు విజయవాడ నగర పాలక సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ యు సి డి విభాగం అధికారి వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషన్లు, ఏసీ, టీవీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ వంటి మరమ్మతులు చేసేవారు పెయింటర్, బ్యూటీషియన్ తదితర తగిన నైపుణ్య సాంకేతిక శిక్షణ సర్టిఫికెట్ ఇవ్వటంతో పాటు జీవనోపాధి కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వీరందరికీ జనవరి 15 నుండి 31 వరకు ఉచితంగా ప్రభుత్వం వారిచే నైపుణ్య శిక్షణ ఇవ్వటమే కాకుండా ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు జిఎస్ సుజాత 8790233881, పి మంజులాదేవి 7780683789లను సంప్రదించాలని సూచించారు.

అభ్యంతరాలు తెలియజేయండి

ప్రజాశక్తి-విజయవాడ: షెడ్యూల్ కులాల సర్వేపై సామాజిక తనిఖీ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని, ఇందులో భాగంగా డ్రాఫ్ట్ లిస్టును గత నెల 26న విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాలలో ప్రచురించడం జరిగిందని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఇందుకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 7వ తేదీలోపు సంబంధిత సచివాలయాలలో రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. అభ్యంతరాలు అన్ని ఆన్లైన్లో నమోదు చేసిన తర్వాత విచారణ చేయించి తుది జాబితాను 17వ తేదీన ప్రచురిస్తామని తెలిపారు.

ఎన్‌టిటిపిఎస్ కాలుష్య నివారణకు కృషి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఎన్టీటీపిఎస్ కాలుష్య నివారణకు ఐకమత్యంగా కృషి చేద్దామని, ఇప్పటికే సాధ్యమైనంత వరకు బూడిద కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడి గ్రామంలో డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని శనివారం వఅశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే అనధికారిక ఉన్న బూడిద నిల్వలను తొలగించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎన్టీటీపీఎస్ నుంచి కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద 4 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారన్నారు. వీటిని అత్యంత కాలుష్య ప్రభావిత ప్రాంతమైన ఖాజీమాన్యంలో అభివద్ధి పనులకు రూ.3కోట్లు, మరో రెండు స్మశాన వాటికల అభివద్ధికి రూ.కోటి కేటాయించినట్లు పేర్కొన్నారు. ఎన్టీటీపీఎస్ నుంచి రావలసిన సిఎస్ఆర్ నిధులను సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాలుష్య ప్రభావిత గ్రామాల్లో ప్రతి నెలకు ఒకసారి ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఎన్టీటీపీఎస్ యాజమాన్యానికి సూచించారు.

ప్రపంచ నాస్తిక మహాసభలు ప్రారంభం

గోరా ఆశయాలు స్ఫూర్తిదాయకం : ఎంపి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మహిళా సాధికారిత కోసం మహిళలు సంఘటితం కావాలని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ బెంజ్ సర్కిల్ దగ్గర ఉన్న నాస్తిక కేంద్రంలో శనివారం ప్రారంభమైన 12వ ప్రపంచ నాస్తిక మహాసభలకు ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 12వ ప్రపంచ నాస్తిక మహాసభల సావనీరుతో పాటు, ప్రపంచ నాస్తిక మహాసభల కన్వీనర్ డాక్టర్ సమరం హిందీలోకి అనువదించిన పాజిటివ్ ఏథిజం పుస్తకం, డాక్టర్ కీర్తి బొల్లినేని రచించిన హౌ ఇండియన్స్ ఎథెస్ట్ మువెంట్ షేప్డ్ మై లైఫ్ పుస్తకాలను ఎంపి కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సంఘసంస్కర్త, హేతువాది, నాస్తికవాద నేత గోరా ఆశయాలు, ఆలోచనలు స్ఫూర్తి దాయకమన్నారు. డాక్టర్ జి.సమరం నెలకొల్పిన వాసవ్య సెంటర్ లో నిరంతరం సామాజిక అవగాహన కార్యక్రమాలు జరుగుతా వుంటాయన్నారు. ఇటీవలే డాక్టర్ కీర్తి కలిసినప్పుడు మహిళా సాధికారిత విషయంపై చర్చించుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం మరిన్నీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ గోరా ఆశయాలు విని ఎంతోగానో స్ఫూర్తి పొందామన్నారు. దేవుడి పై నమ్మకంతో అనేక గంథ్రాలు వచ్చినా..ఆ గంథ్రాల సారాంశం మానవ సేవే మాధవ సేవ అని వుంటుందన్నారు. గోరా ఆశయం కూడా అదేనన్నారు. ఆయన ఎన్నో సేవ కార్యక్రమాలు చేయటంతో పాటు వర్ణవ్యవస్థ, అంటరానితనంపై యుద్ధం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ గోరా, కొమరేషన్, ఫెడరేషన్ ఆఫ్ రెషనలిస్ట్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ నరేంద్ర నాయక్, కేంద్ర సాహిత్య అవార్డ్ గ్రహీత దేవరాజు మహారాజు, స్వాతంత్య సమరయోధురాలు మనోరమలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



10వ తరగతి టి.సి. పోయినది

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, ఐనంపూడి గ్రామ కాపురస్తులు వల్లభనేని వీరాంజనేయులు, తండ్రి : సాంబశివరావు అను నా యొక్క ఒరిజినల్ టెన్త్ క్లాస్ బదిలీ సర్టిఫికెట్ (టి.సి.) పోయినది. ఐనంపూడి గ్రామంలో జిరాక్స్ తీయించుకొను నిమిత్తం వెళుచుండగా మార్గమధ్యంలో పోయినది. ఎంత వెదికినా దొరకలేదు. కావున దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌లో గానీ, పమిడిముక్కల పోలీస్‌స్టేషన్‌లో గాని ఇవ్వగలరు.

ఇట్లు
వల్లభనేని వీరాంజనేయులు,
తండ్రి : సాంబశివరావు,
ఐనంపూడి గ్రామం, పమిడిముక్కల మండలం,
కృష్ణాజిల్లా. సెల్ : 77020 75874

IN THE COURT OF THE III ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA
I.A. No. 380/2024 in O.S. no. 644/2009

Between :
M.Padmavathi .... Petitioner
And
Nakoda Bhairav Tools, Prop; Sanjay Kumar ..... Respondent

NOTICE

To,
Nakoda Bhairav Tools, Prop; Sanjay Kumar, D.No. 12-4-6/2, Shaik Umar Street, Tarapet, Vijayawada-1.

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంటు నోటీసు నిమిత్తం సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా ది. 20-1-2025నకు వాయిదా వేసివున్నారు. రెస్పాండెంటు వాయిదా తేదీన అనగా ది.20-1-2025న ఉదయం 10-30 గం.లకు పైన పేర్కొనబడిన కోర్టుయందు వ్యక్తిగతంగా హాజరు కావలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును.

(By the Order of the Court)
వాయిదా : 20-1-2025
సమయం: 10-30 గం.లకు

V.Nagendra Rao,
Advocate,
26-4/1-6, Gandhi Nagar,
Vijayawada-3

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

ఇబ్రహీంపట్నం శాఖ,
వి.టి.పి.యస్ మెయిన్ రోడ్, సెక్యూరిటి కాలని ఎదురుగా, ఇబ్రహీంపట్నం, యన్.టిఆర్ జిల్లా-521456, ubin0810274@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రక టన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

టూ :

ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్. యస్.కె మార్బుల్స్, ప్రొ॥ **నజీరూన్ షేక్,** 2) **శ్రీమతి నజీరూన్ షేక్,** భర్త: కరిముల్లా షేక్, 3) **శ్రీ కరిముల్లా షేక్,** తండ్రి: నన్నే సాహెబ్, ఫ్లాట్ నెం. 303, స్వర్ణ అపార్ట్‌మెంట్స్, వి.టి.పి.యస్ రోడ్, ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456.
స్థిరాస్థి వివరములు: ఆస్తి-1: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం గ్రామ మరియు గ్రామ పంచాయితీ, వెటర్నరీ హాస్పటల్ దగ్గర మాస్కు స్ట్రీట్ దగ్గర డి.నెం. 21-170, ఆర్.యస్. నెం. 91/11 కలిగి మొత్తం 242 చ॥గ॥ల రెసిడెన్సియల్ ప్లాట్ **శ్రీమతి నజీరూన్ షేక్,** భర్త: కరిముల్లా షేక్ కు చెందినది. దీనికి హద్దులు: **తూర్పు:** సరస్వతి గారి ఆస్తి, **దక్షిణం:** రోడ్, **పడమర:** మిగిలినవారికి అమ్మిన షేక్ మీరా గారి ఆస్తి **ఉత్తరం:** సి.హెచ్. ఆనంద్‌రావు గారి ఆస్తి. **ఆస్తి-2:** కొండపల్లి మున్సిపాలిటి, ఇబ్రహీంపట్నం మండలం & గ్రామం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా & ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ దగ్గర మొత్తం 1498.72 చ॥గ॥లలో "స్వర్ణ పాలస్" పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్‌లో ఎ బ్లాక్, 2వ ఫ్లోర్, ఫ్లాట్ నెం. 303, ఆర్.యస్.నెం.232/1 కలిగి మరియు 27 చ॥గ॥ల అవిభాజ్యపు స్థలం వాటా, **శ్రీ కరిముల్లా షేక్,** తండ్రి: నన్నే సాహెబ్ గారికి చెందినది. దీనికి హద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై & కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై & మెట్లు.
డిమాండ్ నోటిసు తేది: 16-06-2021 **స్వాధీనత నోటిసు తేది: 16-04-2022**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) **శ్రీ కరిముల్లా షేక్,** తండ్రి: నన్నే సాహెబ్, డోర్.నెం.21-152, ఫ్లాట్ నెం.104, శ్రీ బాలాజి అపార్ట్‌మెంట్, వెస్ట్ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456 2) **శ్రీమతి నజీరూన్ షేక్,** భర్త: కరిముల్లా షేక్, 3) **శ్రీ కరిముల్లా షేక్,** తండ్రి: నన్నే సాహెబ్, ఆర్.యస్.నెం. 91-బి, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. 103, కార్తికేయ రెసిడెన్సి, వెస్ట్ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456.
స్థిరాస్థి వివరములు: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం, వెస్ట్ ఇబ్రహీంపట్నం, కార్తికేయ రెసిడెన్సి, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. 103, డి.నెం. 32-18, ఆర్.యస్.నెం. 91-బి కలిగి మొత్తం 1176.03 చ॥గ॥ల రెసిడెన్సియల్ ప్లాట్ మరియు 58.8 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా. దీనికి హద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై & మెట్లు. **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై,
డిమాండ్ నోటిసు తేది: 11-01-2022 **స్వాధీనత నోటిసు తేది: 13-04-2022**

విషయం: SARFAESI Act (Act 54 of 2002) **క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన పైన వివరించిన ఆస్థి బకాయి మొత్తము రాబట్టుటకు అమ్మకం జరుగుతుంది.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఇబ్రహీంపేట శాఖ, వి.టి.పి.యస్ మెయిన్ రోడ్, సెక్యూరిటీ కాలని, ఇబ్రహీంపట్నం, యన్.టి.ఆర్ జిల్లా-521456.వారు సెక్షన్ 13(2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ Act 2002.క్రింద తేదీన డిమాండ్ నోటీసు జారీచేసినారు అందులో నిర్మిత సమయంలో బకాయిలు చెల్లించమని కోరినారు.

మీరు తగు నోటీసుకు స్పందించనందున అధీకృత అధికారి సెక్షన్ 13(4) Act రీడ్ విత్ రూల్ 6/8 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు 2002, క్రింద ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

తగు ఆస్తులను స్వాధీనం చేసుకునపటికి మీరు బ్యాంకు కు బాకాయి చెలించలేదు కునుక మీ ఆస్తులను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత ఈ-వేలం ద్వారా అమ్మటకు అధీకృత అధికారి నిర్ణయించడమైనది. ఈ-వేలం సమయం, తేదీ, రిజర్వు ధర సర్వీస్ ప్రొవైర్ వివరములు విడిగా తెలియచేయబడును మీరు గనక బ్యాంకు కు బకాయ ,వడ్డీ, ఖర్చులు ఈ వేలం సమయం లోపు చెలించనట్లయితే ఈ-వేలం ప్రక్రియ ఆపబడును మరియు సెక్షన్ 13(8) లో నిర్దేశించిన విధముగా మీరు మీ ఆస్తిని రెడీమ్ చేసుకోవచ్చు.

తేది : 18-12-2024
ప్రదేశం : ఇబ్రహీంపట్నం
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఏరో నాటికల్ పరికరాలపై పోటీలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : విజనరీ టెక్నికల్ ఈవెంట్స్ నిర్వహించటం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందని, విద్య పట్ల జీవితం పట్ల పోటీ తత్వం అలవడుతుందని ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. శనివారం కళాశాలలో వివిధ రకాల ఏరో నాటికల్ పరికరాలపై సిఎస్ఈ ఏరో విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంకేతిక పరికరాలు తయారు చేశారు. ఈ సందర్భంగా గెలిచిన విజేతలకు బహుమతులను అందజేసిన రాంబ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పోటీతో కూడిన అధ్యయనం చేయాలని, దానితోపాటు కొత్తగా ఆలోచించాలని అలా ఆలోచన చేసిన వారు మాత్రమే ఇంజనీరింగ్ రంగంలో ముందుకు వెళ్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్ వి ప్రసాద్, కేపీఎస్ వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోళ్లకు టీకాలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : కోళ్లకు కుక్కెర వ్యాధి, ఫాల్ ఫాక్స్ రాకుండా టీకాలు వేయించుకోవాలని పమిడిముక్కల పశు వైద్యాధికారిరా కాటూరి రాం నరేష్ తెలిపారు. శనివారం మండలంలోని గురజాడ గ్రామంలో కోళ్లకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పమిడిముక్కల మండలంలోని అన్ని గ్రామాలలో టీకాలు వేస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోళ్లకు వ్యాధులు రాకుండా టీకాలు తప్పక వేయించాలన్నారు.

జలధీశ్వరున్ని దర్శించుకున్న ఎసిఎల్

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాలలో బాలపార్వతీ సమేత జలధీశ్వర స్వామి వారిని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ అసిస్టెంట్ కన్జర్వేషన్ ఆఫ్ ఫారెస్ట్(ఏసీఎల్) అధికారి ఆర్ శ్రీనివాసరెడ్డి -మల్లేశ్వరి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించారు. రుత్వికులు ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయంలో శాస్త్రోక్తంగా విశేష పూజలు జరిపారు . జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకష్ణ జలధీశ్వర ఆలయం ప్రాచీన చరిత్రను గూర్చి సమగ్రంగా వారికి వివరించారు. వెంకట రామకష్ణ స్వామి వారి జ్ఞాపికతో వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం బాల పార్వతి సమేత జలదీశ్వర స్వామి వారి దేవస్థానం చరిత్ర సంక్షిప్త పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ విభాగం నాగాయలంక ఎస్సై శ్రీనివాసరావు, రుత్వికులు ఉమామహేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభం

ఉయ్యూరు మండలంలో పథకం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బోడే ప్రసాద్

బంటుమిల్లిలో భోజనం చేస్తున్న ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాష్ట్రంలో విధ్యాభివృద్ధికి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకుని కష్టపడి విద్యనభ్యసించి ప్రయోజకులు కావాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాళలో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్న వారు ఎక్కువగా పేద వర్గాలకు చెందిన వారే అని, వారికోసం ప్రభుత్వం ఈ మంచి పథకాన్ని ప్రారంభించిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని కళాశాలకు, తలితండ్రులకు పేరుప్రఖ్యాతులు తేవాలన్నారు. సర్పంచ్ గోలి వసంతకుమార్, కళాశాల అభివద్ధి కమిటీ సభ్యుడు కాకానిశ్రీనివాసరావు, పొ ట్లూరి శ్రీనివాసరావు, యెనిగళ్ల కుటుంబరావు, డీవైఈఓ పద్మారాణి, ఎంఈఓ సుధారాణి, కళాశాల ప్రిన్సిపాల్ విజయ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని అంగలూరు, కవుతరంలోని హైస్కూల్ ప్లస్ పాఠశాలలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ భోజన పథకం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగలూరు సర్పంచ్ రవికుమార్ ఎంఈఓ 1 జి జగన్ మోహన్ రావు, ఎం ఈ ఓ2 జిగోపాలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ త్రిపుర సుందరి, ఎంఈఓ 2 వెంకటేశ్వరరావు, జడ్పీటిసి వెంకటరమణ, ప్రెసిడెంట్ సుజ్ఞనం కష్ణవేణీ, కూనపరెడ్డి వీరబాబు పాల్గొన్నారు

ప్రజాశక్తి - మైలవరం : క్రమశిక్షణ పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మైలవరంలోని వివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంతోమంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యాల్లాంటి వారు ఉంటారని అలాంటివారు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుచితో పాటు సుచిగా భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్ మంజు భార్గవి, ఎంఇఒ బాలు, ప్రిన్సిపాల్ సరళ కుమారి, కుటమి నాయకులు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కంచికచర్ల :** స్తానిక ప్రభుత్వ జూనియర్ కలాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం నందిగామ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇమె మాట్లాడుతూ . రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 475ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉచిత భోజన పథకం అమలు చేస్తున్న ఘనత కూఠమి ప్లభుత్వానికే దక్కిందన్నారు. ఈ పథకం అమలుకు రూ. 29. 39 కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు వెల్లడించారు. మొత్తం 11,028 మంది ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు తెలిపారు.వచ్చే ఆర్థిక సంవత్సరానికి మరో రూ. 85.84కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వుల్లో సర్కార్ పేర్కొందనీ తెలిపారు.అనంతరం జరిగిన పరీక్షల్లో మొదటి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల తహసిల్దార్ పీ జాహ్నవి, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలు ఇవ్వాలని అర్జీ

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో 12 ఎకరాల సీలింగ్ భూమి లబ్ధిదారులకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు బర్రె లెనిన్ రెవెన్యూ అధికారులను కోరారు. శనివారం గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. సీలింగ్ భూమి సాగుదారులతో కలిసి ఆయన సదస్సులో మాట్లాడారు. 1987 లో 12 ఎకరాల భూమిని 24 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారన్నారు. వాటికి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. లబ్ధిదారులకు వెంటనే పాస్ పుస్తకాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వే మౌనిక, విఆర్ఓ రామాంజనేయులు, పేద రైతులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న లెనిన్,

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ఉంగుటూరు మండలంలో పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహి స్తారని ఎంఇఓ -2 జె సాంబశివరావు అన్నారు. మండల కేంద్రం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పూర్వ విద్యార్థి విశ్రాంత అద్యాపకులు కొయ్యగూరపాడు వాసి అయిన దోనేపూడీ రంగారావు వారి తల్లి తండ్రులు వెంకటేశ్వరరావు, సరస్వతి జ్ఞాపకార్థం పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న 52 మంది విద్యార్థులకు యూటిఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్ (మోడల్ టెస్ట్ పేపర్ పుస్తకాలు) శినివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాంబశివరావు మాట్లాడుతూ విద్యా వ్యాప్తికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని, దాతల ప్రోత్సాహాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించడం ద్వారా దాతల సహకారం ఉపయోగించుకున్న వారవుతారని అన్నారు. అలాగే పాఠశాలలో పదవ తరగతిలో అత్యదికంగా మార్కులు సాదించిన వారికి ప్రోత్సాహక బహామతి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయిని సిహెచ్ అనిత , ఎస్ఎంసి చైర్మన్ పులి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని డాక్టర్ జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ నీరజ అన్నారు. శనివారం ఉయ్యూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలలో సహాయ పడేందుకు రివైజ్డ్ టెస్ట్ పేపర్స్ మెటీరియల్ ను విద్యార్థులకు అందించారు. ట్రస్ట్ ట్రెజరర్ కే స్వరూప రాణి, రిటైర్డ్ ఎంఈఓ యుటిఎఫ్ నాయకులు కే ఆనంద్ విశ్వ మోహన్, కే శివ నాగేంద్రం బి రాజేష్ నెమ్మాది గోపాల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉయ్యూరు మండలంలో...

ఆటో ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : టైర్ పేలడంతో ఆటో అదుపు తప్పి మహిళ మృతిచెందిన ఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామం నుండి ఏ.కొండూరు మండలం కోడూరు గ్రామంలో మిరపకాయ కోతకు వెళ్లి వస్తుండగా ఏ కొండూరు రోడ్‌లోని ఎన్ఎస్‌పి కాల్వ సమీపంలో ప్రమాదం జరిగింది. ఆటో టైర్ పేలడంతో ఆటో అదుపుతప్పింది. దీంతో ఆటో డ్రైవర్ తేళ్ళూరి ఆనంద్‌కు, ప్రయాణికురాలు దోనెల్లి మునిమ్మ (35), చాట్ల మరియమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని విస్సన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మునిమ్మ మతి చెందింది. మరియమ్మను మెరుగైన వైద్యం కోసం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి, ఆనంద్‌ను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

వరికుప్ప దగ్ధం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని చిట్టూర్పు గ్రామంలో 2 ఎకరాల 25 సెంట్ల వరికుప్ప దగ్ధమైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. చల్ల పల్లి మండలం వక్కలగడ్డ గ్రామానికి చెందిన కౌలు రైతు మట్టా విజయ రాజు చిట్టూర్పు గ్రామంలో 2.25 సెంట్లు వరి సాగు చేశాడు. శనివారం ఉదయమే వరికుప్ప నుంచి మంటలు రావడంతో స్థానికులు సమాచారం అందించారు. వెంటనే అవనిగడ్డ అగ్నిమాపక శాఖ వారికి తెలియజేయడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. రూ. 1.50 లక్షలు నష్టం జరిగినట్టు అధికారులు తెలిపారు.

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి - గుడివాడ : అరుణాచల్‌ప్రదేశ్‌లో సిఆర్‌పిఎఫ్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతిచెందిన గుడివాడకు చెందిన కర్రా రామకృష్ణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావులు పరామర్శించారు. శనివారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని ఎన్జీవోస్ కాలనీలో రామకష్ణ భార్య సంధ్య, ఇద్దరు కుమారులు, కుటుంబ సభ్యులకు రాము, రావిలు మనోధైర్యం చెప్పారు. రామకృష్ణ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఐదో తేదీ ఆదివారం రామకృష్ణ భౌతికకాయం గుడివాడ చేరుకుంటుందని, అనంతరం ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు జరుగుతాయని రామకష్ణ సన్నిహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కనకాంబరం, మెరుగు మోజెస్, దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు పొంగులేటి జయరాజు పాల్గొన్నారు.

నానాజీపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - గుడివాడ : వికలాంగులను కుంటివాళ్లు అనటం వికలాంగుల వికలత్వాన్ని వేలెత్తి చూపడమేనని జాతీయ మానవ హక్కుల ఛైర్మన్, రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ అమ్మిరెడ్డి రజిని అన్నారు. శనివారం స్థానిక 1టౌన్ పోలీస్ వద్ద ఆమె విలేకర్లుతో మాట్లాడుతూ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజుపై అనుచిత వాఖ్యలు చేసిన అట్లూరి నానాజీపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 92 బి.ఎన్.ఎస్ యాక్ట్ ప్రకారం వికలాంగుల కేసుపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు. ఈ సెక్షన్లలో ఎటువంటి ఎంక్వయిరీ, సాక్ష్యాధారాలు అవసరం లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవచ్చున్నారు.

ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి గూడూరు : వైసీపీ కార్యకర్తలు చేతిలో గాయపడి మృతిచెందిన నాయుడు శ్రీను కుటుంబ సభ్యులను పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం పరామర్శించారు. గూడూరు మండలం పోసినవారిపాలెం గ్రామపంచాయతీ , పిండి వారి పాలెం గ్రామంలో ఇటీవల జరిగిన పైడమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఊరేగింపులో వైసీపీ కార్యకర్తల చేతిలో గాయపడి చికిత్స పొందుతూ నాయుడు శ్రీను ఇటీవల మృతి చెందాడు. డీసీ చైర్మన్ పోతన స్వామి,పార్టీ నాయకులు సిరివెళ్ల శ్రీను, ఎన్ ఏ బేగ్, సిరివెళ్ల సుబ్రహ్మణ్యం, జున్ను ప్రసాద్, పేరం రాజు, పరామర్శించిన వారిలో ఉన్నారు.

కూటమి ప్రభుత్వంపై నీరు గారుతున్న ఆశలు

సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రత్యేక కార్యక్రమంలో చిన్నారులు

ప్రజాశక్తి పుస్తక ప్రదర్శనను చూస్తున్న దృశ్యం

పిఎన్ఎం కళాకారుల గీతాలాపన

ప్రజాశక్తి - తిరువూరు : కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న కొత్త ఆశలు, భ్రమలు నీరుగారుతున్నాయని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం.ఎన్నికల్లో చేసిన వాగ్ధానాల అమలు నామమాత్రంగా ఉండటం, సూపర్ సిక్స్ పథకాలురాక రాకపోవడం, అధిక ధరలు, విద్యు త్ ట్రూఅప్ ఛార్జీల భారం, పన్నుల భారంతో ప్రజల్లో అసంతృప్తి ప్రారంభమైందని చెప్పారు. సిపిఎం జిల్లా ప్రతినిధుల మహాసభ శనివారం తిరువూరు సుగాలి కాలనీలో గల సంకా నరసింహారావు ఫంక్షన్ హాల్లోని సీతారాం ఏచూరి నగర్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా డివి.కృష్ణ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం ఇస్తానన్న పథకాలు, డబ్బు ప్రజల వద్దకు రాకపోవడంతో రైతులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మహి ళలు, నిరుద్యోగులు, సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరాశతో ఉన్నారన్నారు. అమరావతి రాజధానిగా ప్రకటించడంతో రియల్ ఎస్టేట్ పుంజుకుంటుందని భూములున్న రైతులు, విజయవాడ పరిసర ప్రజలు, ఆ రంగంలోని వ్యాపారులు భావించారని చెప్పారు. భవన నిర్మాణ వ్యయం పెరగడంతో నిర్మాణ రంగం స్థబ్దతగా ఉందని, ఉచిత ఇసుక ప్రకటన ఆచరణలోకి రాలేదని పేర్కొన్నారు. వరదల సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటనలతో మేలు జరుగుతుందని ఆశపడినా, ఇప్పటికీ 25 శాతం మందికి పరిహారం అందలేదని, వేలాదిమంది అర్జీలు పెట్టుకున్నా పరిహారం ఇవ్వలేని దుస్థితి కూటమి ప్రభుత్వానికి ఏర్పడిందని కృష్ణ అన్నారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ఈ నెల 7న అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా కిడ్నీ సమస్య ఉందని, ప్రధానంగా ఏ.కొండూరు, గంపలగూడెం మండలాల్లో తీవ్రంగా ఉందని అన్నారు. మూడు వందల మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నీ బాధితులను ఆదుకోవాలని, కిడ్నీ వ్యాధిని నిర్మూలించాలని గత ఏడు సంవత్సరా లుగా సిపిఎం ఆందోళన వివిధ రూపాలలో చేస్తుందన్నారు. ఫలితంగా ప్రభుత్వం విజయవాడ, జగ్గయ్యపేట, తిరువూరు, ఏ కొండూరు, నూజివీడు ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసి కొన్ని ఉపశమన చర్యలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. కిడ్నీ వ్యాధికి మూల

కారణమైన ఫ్లోరైడ్ నీటిని నివారించడానికి గ్రామాల్లో ట్యాంక్ ఏర్పాటుచేసి నీటిని అందిస్తుందని చెప్పారు. ఏ కొండూరు మండలంలోని అన్ని గ్రామాలకు రక్షత మంచినీటిని సరఫరా చేసేందుకు కృష్ణా జలాల కోసం పైపులైన్లు వేగవంతంగా వేస్తున్నట్లు డివి కష్ణ పేర్కొన్నారు. ఎ.కొండూరు మండలంలోని రైతులకు 2021లో కొనుగోలు కేంద్రాల నుండి రావలసిన పది లక్షల బకాయిల కోసం ఆందోళన చేయడంతో ప్రభుత్వం వాటిని విడుదల చేసిందని చెప్పారు. గత ప్రభుత్వం అనేక ఎయిడెడ్ విద్యా సంస్థలను ప్రైవేటు విద్యాసంస్థలుగా మార్చుకో వడానికి అవకాశం ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ జగ్గయ్యపేట, నందిగామలలో మూడు నెలల పాటు విద్యార్థి రంగం చేసిన ఆందోళనకు పార్టీ అండగా నిలిచిందని చెప్పారు. 400 మంది విద్యార్థులను పార్టీ నాయకులను అరెస్టు చేయించి 21 మందిపై కేసులు పెట్టినా స్థానిక ఎమ్మెల్యే ఘర్షణలకు, దాడులు చేయించిన ఏ ఒక్కరూ బెదర్లేదని చెప్పారు. విజయవాడ తూర్పు సిటీలో కష్ణా రిటైనింగ్ వాల్ నిర్మాణంపై ఏళ్ల తరబడి చేసిన ప్రజా ఆందోళన ఫలితంగా గత ప్రభుత్వం రూ.220 కోట్ల తో వాల్ నిర్మాణం చేసిందని పేర్కొన్నారు. భారీ వర్షాలకు విజయ వాడ నగరం ముంపు గురై నిరాశ్రయులైన 2.75 లక్షల మందికి పార్టీ సేవా కార్యక్రమాలు చేసింద ని చెప్పారు. 1.80 లక్షల మందికి భోజనం అందించామని తెలిపారు. మిర్చి పంటకు తెగు లు సోకి నష్టపోయిన రైతుల పరిహారం ఇవ్వాల ని చీమలపాడులో చేసిన ఆందోళనలో చేశామ ని చెప్పారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, చేతి వత్తి దారులు, చిరు ఉద్యోగులు, వ్యాపా రుల సమస్యలపై పోరాడే పార్టీ సిపిఎం అని డివి కృష్ణ స్పష్టం చేశారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కోట కళ్యాణ్, కె.శ్రీదేవి, నాగమణి, పి.వి.ఆంజనేయులు, మేకల నాగేంద్ర ప్రసాద్, బోయ సత్యబాబు, మహాసభల ఆహ్వాన సంఘం ఉపాధ్య క్షులు ఎస్.నాగేశ్వర రెడ్డి, గుళ్లపల్లి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎన్.సిహెచ్.శ్రీనివాస్

డి.వి.కృష్ణ

వెంకటరత్నం

వై.నరసింహారావు

మహాసభల సందర్భంగా జెండా ఆవిష్కరిస్తున్న వెంకటరత్నం

మహాసభలకు హాజరైన పార్టీ నేతలు

డాక్టర్ అన్వర్‌కు లండన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం విద్యాధరపురం చెరువు సెంటర్‌కు చెందిన హైకోర్టు న్యాయవాది, రీసెర్చ్ స్కాలర్, సామాజిక సేవకుడు డాక్టర్ షేక్ అన్వర్ లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి అరుదైన ఘనత సాధించారు. విద్య, రీసెర్చ్, సామాజిక సేవలలో అన్వర్ చేసిన అపార కషి ద్వారా ఈ ఘనతను సాధించినట్లు అన్వర్ శనివారం తెలిపారు. 2019లో "ఉత్తమ రీసెర్చ్ స్కాలర్" అవార్డును గెలుచుకున్న డాక్టర్ షేక్ అన్వర్ 2020లో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో పీహెచ్‌డీ పట్టా పొందారు. అనేక అంతర్జాతీయ, జాతీయ జోర్నల్స్‌లో పలు ఆర్టికల్స్, పుస్తకాలు ప్రచురించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును పొందారు. డాక్టర్ షేక్ అన్వర్ ప్రకృతి విపత్తుల సమయంలో కూడా ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనేక అంతర్జాతీయ సంస్థలు, అమెరికన్ మెరిట్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ యూరోపియన్ అక్రిడేషన్ ఫోరం, యూరోపియన్ యూనియన్ వంటి సంస్థలు డాక్టర్ అన్వర్ యొక్క విద్య, రీసెర్చ్ సామాజిక సేవలకు గౌరవం ప్రకటించాయి. తన సామాజిక సేవలతో డాక్టర్ షేక్ అన్వర్ ప్రపంచవ్యాప్తంగా మంచి పేరును తెచ్చుకున్నారు.

శారీరకంగా ఆరోగ్యానికి క్రీడలు చాలావసరం

- శాప్ చైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థుల మానసికోల్లసానికి క్రీడలు దోహదం చేస్తాయని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ చైర్మన్ అనిమినీ రవి నాయుడు అన్నారు. శనివారం రాయనపాడులోని రైల్వే గ్రౌండ్‌లో జిఐజి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షిక క్రీడోత్సవాలు రైల్వే స్పోర్ట్స్ గ్రౌండ్‌లో చాలావైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ అనిమినీ రవి నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా ఆరోగ్యవంతంగా ఉండాలంటే క్రీడలు చాలా అవసరం అని దానికోసం జిఐజి స్కూల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన వారికి ప్రోత్సహకాలు ప్రకటించారని తెలిపారు. జిఐజి స్కూల్ వస్ ప్రిన్స్‌పాల్ రమ్య మాట్లాడుతూ పాఠశాల వార్షిక ప్రణాళికను తెలిపారు. నృత్య ప్రదర్శనలతో క్రీడా ప్రదర్శనలతో ఈ కార్యక్రమం ముగిసింది.

బిటెక్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ కొత్తపేటలో గల పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్న విద్యార్థి మృతిచెందిన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విద్యాధరపురం, సితార సెంటర్, బారా అప్పారావు వీధిలో కళ్యాణ్ (21) తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నాడు. కళ్యాణ్ పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు టెక్నాలజీలో బిటెక్ ఈఈఈ చివరి సంవత్సరం చదువుతున్నాడు. రెండు నెలలుగా కాలేజీలో జరుగు ప్రాజెక్టు పనికై గ్రూపులో మేసేజ్‌లు పెట్టగా ఆ మెసేజ్‌లు ఒక అమ్మయి గురించే అనుకొని కాలేజీ వాళ్ల మానసికంగా ఒత్తిడి చేయటంతో మనస్థాపం చెంది ఈ నెల 27న రాత్రి ఇంట్లో విషం తీసుకున్నాడు. కుటుంబ సభ్యులకు ఈ విషయం ఆలస్యంగా తెలియడంతో 28న జిజిహెచ్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కళ్యాణ్ మృతిచెందాడు. పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కష్టపడి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

యువ కెరటాలు- 2025లో మంత్రి కొల్లు రవీంద్ర

మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యార్థుల్లో పట్టుదల, కృషి ఉంటే ఋషులవుతారని, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు కష్టపడి లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర యువతకు ఉద్బోధించారు. స్థానిక హిందూ కళాశాల మైదానంలో శుక్రవారం నుంచి జరుగుతున్న యువ కెరటాలు కార్యక్రమంలో శనివారం సాయంత్రం మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, విశ్రాంత న్యాయమూర్తి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని యువతలో స్ఫూర్తిని నింపారు. అనంతరం వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టుదల ఉంటే అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థానానికి ఎదగవచ్చనడానికి ప్రత్యక్షంగా మన ముందున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు. మారుమూల ప్రాంతంలో పుట్టి, ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఐఏఎస్ అయ్యారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అభిలాషించారు. జీవితంలో ఎదగటానికి పెట్టుబడి అవసరం లేదని, మంచి ఆలోచన కలిగి ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని యువతకు సూచించారు.

సోషల్ మీడియా, డ్రగ్స్ యువతకు ప్రమాదం : జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ డికె బాలాజీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతకు సోషల్ మీడియా, డ్రగ్స్ వినియోగం రెండూ ప్రమాదకరంగా మారాయని అన్నారు. అవసరం మేరకే సోషల్ మీడియాను వినియోగించాలని, ఎక్కువ సమయాన్ని కేటాయించి తమ విలువైన సమయాన్ని వధా చేసుకోవద్దని, డ్రగ్స్ జోలికి పోవద్దని సూచించారు. జీవితంలో పుట్టుకతో ఎవరూ ధనవంతులుగా లేదా తెలివి తేటలు కలిగిన వారిగా జన్మించరని, లక్ష్యసాధనతోనే గొప్పవారుగా ఎదుగుతారన్నారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్న వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని యువతలో స్ఫూర్తిని నింపారు. తాను విద్యార్థి దశ నుంచి ఐఏఎస్ వరకు లక్ష్యాన్ని సాధించిన తీరును ఆయన ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు తమ నత్య ప్రదర్శనలతో ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండి రామకష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో 'ఎడ్యుకేషన్ చిల్డ్రన్'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు క్రమశిక్షణతో కూడిన విద్య చేకూరుతుందని సర్పంచ్ కాగిత అమర్ నరేంద్ర బాబు అన్నారు. గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గుడ్లవల్లేరు, కవుతరం, డోకిపర్ర సెక్టర్ల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో శనివారం ఎడ్యుకేషన్ చిల్డ్రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహణ గూర్చి చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం చిన్నారులకు డైపర్, వివిధ మెటీరియల్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

గోపాలమిత్రల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న బూర సుబ్రహ్మణ్యం

గోపాలమిత్రల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గోపాలమిత్ర సర్వీస్ పథకంలో పనిచేస్తున్న వారికి శాశ్వత ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు కృష్ణా జిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ. పశుగణాభివద్ధి సంస్థలో గోపాలమిత్రలు గా పనిచేస్తున్న గోపాల్ మిత్ర సర్వీస్ అసోసియేషన్ కృష్ణా జిల్లా సర్వసభ్య సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బూర.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం వారికి శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం అనంతరం కష్ణా జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి చలమల శెట్టి రామకష్ణ, జీవి సుబ్రహ్మణ్యేశ్వర రావు,ఉపాధ్యక్షులుగా గుడివాడ రవికుమార్ ,సహాయ కార్యదర్శి కాట్రగడ్డ నాగరాజు. కోశాధికారి కొలసాని లీలా శివకుమార్. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఎండి ఉస్మాన్, వి నాగపదేశ్వరరావు, కే శ్రీనివాసరావు, వేమవరపు కొండలరావు, రుద్రపాటి శేఖర్ బాబు, శ్యామ్ కష్ణ ఆరుగురిని ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఎన్నుకున్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి చలమల శెట్టి రామకష్ణ అధ్యక్షత వహించారు.

మెను ఛార్జీలు పెంచాలని వినతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : మెనూ ఛార్జీలు పెంచకుండా కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ అమలు చేయలేమని మధ్యాహ్న భోజనం పథకం కార్మిక సంఘం మండల కార్యదర్శి సయ్యద్ మహాభూబీ అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం మండల కమిటీ ఆద్వర్యంలో శనివారం మండల విద్యాశాఖాధి కారి - 2 జె సాంబశివరావు కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహాభూబీ మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా చారుతో పాటు కూర కూడా ఏర్పాటు చేయాలనే పేరెంట్స్ కోరిక మేరకు అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చారని, కానీ మెనూ ఛార్జీలతోపాటు అదనపు కార్మికుల

నియామకం, వేతనాలు పెంచేవరకు కొత్త మెనూ అమలు చేయలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నాగలక్ష్మి, కోటేశ్వరి, అన్నపూర్ణ, సత్యవతి తదితరులు ఫాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నూతన సంవత్సరం సందర్భంగా ఏపీసిపి ఎస్ఇఎ ముద్రించిన 2025 కేలండర్ ను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ,జిల్లా విద్యాశాఖ అధికారి పి వి జె రామరావు శనివారం కలక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేపేటి సత్యనారాయణ, కష్ణా జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ నాంచారయ్య,, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.ఎం దాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అర్జ నాగరాజు,జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి దీపక్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అక్బర్ ఖాన్, జిల్లా ట్రెజరర్ ఎం వీరయ్య నాయక్ పాల్గొన్నారు.

7న గుడివాడలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - గుడివాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్, గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈనెల 7వ తేదీన గుడివాడ లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల నందు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి పి. నరేష్ కుమార్, గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణి సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, టాటా క్యాపిటల్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారన్నారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు 7వ తరగతి నుండి 10వ తరగతి, ఐటిఐ(ఫిట్టర్), ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 31 సంవత్సరాల లోపు వారు అర్హులన్నారు. మరిన్న వివరాలకు 98488 19682, 9988853335, 8712655686, 8790118349, 8790117279 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

10న సంక్రాంతి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : వాకర్స్ అసోసియేషన్ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కెవిఆర్ కిషోర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం రెండు గంటల నుంచి పోటీలు జరుగుతాయని, పోటీల్లో పాల్గొనే మహిళలు వారే ముగ్గులు, రంగులు తెచ్చుకోవాలన్నారు. ఈ పోటీల్లో ఉప్పు, రసాయనాలు వాడకూడదన్నారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతిగా 3000, రెండవ బహుమతిగా 2000, మూడవ బహుమతిగా 1500, నాలుగవ బహుమతిగా వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ఈనెల 5వ తేదీ నుండి 8 తేదీ వరకు తమ ఎంట్రీలను 9885068099 ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.

ర్యాగింగ్ నిర్మూలనపై అవగాహన

ముఖ్య అతిథిని సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ కళాశాలలో జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిర్మూలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ వ్యవహరించగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు మాట్లాడుతూ సీనియర్స్ కి జూనియర్స్‌కి స్నేహపూర్వక వాతావరణం అలవర్చుకోవాలని తద్వారా ఎలాంటి సమస్యలు తలెత్తవని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ కళాశాలలో ఎటువంటి ర్యాగింగ్ సమస్యలు తలెత్తిన ర్యాగింగ్ వ్యతిరేకత కమిటీకి నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సెల్ ఫోన్ మాధ్యమాల్లో నిజానిజాలు తెలియకుండా వ్యక్తిగత విషయాలను పోస్ట్ చేయవద్దని అలా ఎవరైనా ర్యాగింగ్ చేస్తే శిక్ష అర్హులు అవుతారని హెచ్చరించారు. ర్యాగింగ్ సమస్య తీవ్రతను బట్టి జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చివరిగా ముఖ్య అతిథిని మొమెంటుతో బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల ఎన్. ఎస్. ఎస్ ప్రతినిధి వి. ఎల్. వినోద్ కుమార్, అధ్యాపకులు డాక్టర్. షేక్ అమీనాభి తదితరులు పాల్గొన్నారు.

విద్యా దాతల త్యాగనిరతి మరువరానిది

ప్రజాశక్తి-ఉయ్యూరు : దేశభవిష్యత్తును నిర్ణయించే విజ్ఞానకేంద్రాలైన పాఠశాలలను స్థాపించి గ్రామాలలో సైతం విద్యనభ్యసించి ప్రయోజకుల య్యేందుకు కారకులైన నిస్వార్థ సేవకులను గుర్తు చేసుకోవడం ఎంతో ఆనందదాయకమని ఎమ్మెల్యే బోడెప్రసాద్, మాజీ మంత్రి వడ్డే శో భనాద్రీశ్వరరావు అన్నారు. కడవకొల్లులో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల స్థాపించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో ని ర్వహించిన శతాబ్ది ఉత్సవంలో బోడె ప్రసాద్, శోభనాద్రీశ్వరరావు పాల్గొన్నారు. ఈసం దర్భంగా బోడెప్రసాద్ మాట్లాడుతూ ఉయ్యూరు పరిసర గ్రామాల్లో పాఠశాలలు లేని రోజుల్లో ఆయా గ్రామాలకు ఉపయోగ పడేలా కడవ కొల్లులో 1925 సంవత్సరంలో పా ఠశాల ప్రారంభించిన ఉయ్యూరు ఎస్టేట్ జమిందార్ మేకా వెంకటాద్రి అప్పారావు, త రువాత పాఠశాల భవన నిర్మాణం పూర్తిచేసిన కడవకొల్లుకు చెందిన అరిగపూడి వెం కటరామయ్య సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో విద్యనభ్యసించే పేద వర్గాల పిల్లలేనని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎందరో ఉన్నత స్థాయికి చేరుకుని పేరు గడించారని శోభనాద్రీశ్వరరావు అన్నారు. డీవైఈఓ ఐ.పద్మారాణి, ఎంపీడీఓ శేషగిరిరావు, ఎంఈఓ సుధారాణి, సర్పంచ్ మంగినేని సుధారాణి,

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

పాఠశాల విద్యాకమి టీ చైర్మన్ ఉన్నం చిన్నారి, పాఠశాల వ్యవస్థాపక వారసుడు అరికపూడి రాజేంద్రప్రసాద్ , పాఠశాల హెచ్ఎం శ్రీధర్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి ఆనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కొత్త సంవత్సరంలో మొట్టమొదటి సారిగా దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి శనివారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.రామచంద్ర మోహన్, అధికారులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం దేవాలయాల ఆధునీకరణకు, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. అనంతరం ఆలయ అధికారులతో సమావేశమై ఆలయ అభివృద్ధిపై చర్చించి, రోజు వారి కార్యక్రమాలపై చర్చించారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్‌లో యాత్రికులు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్యూలైన్‌లో ఉన్న యాత్రికులతో సెక్యూరిటీ సిబ్బంది మర్యాద పూర్వకంగా సమాధానం ఇస్తూ సజావుగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నేడు కెబిఎన్ కాలేజీలో మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈ నెల 5న ఆదివారం విజయవాడ పశ్చిమనియోజకవర్గంలో కె.బి.ఎన్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్‌లో పేద మధ్యతరగతి ప్రజల కోసం అధునాతన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఫ్రీ మెడికల్ క్యాంపులో గో హాస్పటల్స్ వారి సహకరంతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే వైద్య సేవలతోపాటు పరీక్షలను ఉచితంగా నిర్వహించటమే కాకుండా ముందుల కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి డాప్లర్ స్కానింగ్ టెస్ట్ ఉచితంగా చేస్తారని తెలిపారు. పోనెక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో శంకర్ ఐ హాస్పటల్ వారు కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

కిశోరి వికాసంపై శిక్షణ

ప్రజాశక్తి విస్సన్నపేట : విస్సన్నపేట వెలుగు కార్యాలయంలో కిశోరి వికాసం-2 మండల స్థాయి శిక్షణ కార్యక్రమం ఐసిడిఎస్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ముఖ్యంగా 11 ఏళ్ల నుండి 18 ఏళ్ల వరకు విద్యా, వైద్యం,ఆత్మ రక్షణ,బాల్య వివాహాలను అరికట్టుట, లైంగిక వేధింపులు,వ్యక్తిగత ఋతుస్రావ పరిశుభ్రత,లింగ వివక్ష,నైపుణ్యం అంశాలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమం జరిగింది. అంతేకాక మన సమాజంలో అత్యంత తీవ్రమైన సమస్య ఆడపిల్ల భద్రత 21 వ శతాబ్దంలో ఉన్నాం మనం ఆధునిక సమాజంలో ఉన్నామా,ఆటవిక సమాజంలో ఉన్నామా లింగ వివక్ష ఎక్కడ ఉంటుందంటే ఎక్కడైతే ఆర్థిక అసమానతలు నెలకొంటాయో అక్కడే ఉంటాయి.ఏ కుటుంబం అయిన పిల్లలందర్నీ సమనత్వంగా చూడాలి అప్పుడే లింగ వివక్షత రూపుమాపుతుంది.దేశంలో 60%మంది మహిళలు రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు.మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే రుచికరమైన ఆహారాన్ని వదిలేయాలని ఆరోగ్యంగా ఉండే ఆహారాన్నే తినాలని లైంగిక వేధింపులు లేని సమాజం కావాలని ప్రతి కుటుంబంలో తల్లితండ్రులు కొడుకులకు నేర్పించాల్సిన అంశం ఆడ మగ అన్న తేడా లేకుండా పెంచాలి.బాల్యం వివాహం అరికట్టాలంటే ఉద్యోగం వచ్చే వరకు చదివించాల్సిందే అని అనేక అంశాలపై శిక్షణ కేంద్రంలో క్షుణ్ణంగా వివరించారు .ఈ కార్యక్రమంలో సిడిపిఓ జి.సత్యవతి ,ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.శివకుమారి ఏపిఎం ఏ జమలయ్య ఎంఈఓ ఈ సుధాకర్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్ కే బాజీ, ఏ.చైతన్య భవాని, తదితరులు పాల్గొన్నారు.

అనిగండ్లపాడులో రైతు సదస్సు

ప్రజాశక్తి - వత్సవాయి : అనిగండ్లపాడు గ్రామంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు అడిగిన పలు చీడ పీడ సమస్యలకు నివారణ చర్యలను సూచించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు చార్ట్లు, వివిధ వ్యవసాయ నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ఎం.సురేష్ కుమార్, కె.ఎల్.రావు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కె.అచ్యుత రాజు, వ్యవసాయ కళాశాల విస్తరణ అధ్యాపకులు మండవ శ్రీనివాసరావు, గరికపాడు పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ఎస్.కృష్ణం రాజు, అనిగండ్లపాడు గ్రామ ఎం.పి.టి.సి.పొందూరి విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన శాస్త్రవేత్తలు భూమి ఆరోగ్యం మెరుగు పరచడానికి, పంటల ఆర్యోగ్యం గురించి మెళకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.నాగేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, పి.రాదయ్య, పి.రామకృష్ణ , వి.వీరభద్రరావు, టి.మురళీ, జనార్ధన్‌రావు, పలువురు రైతులు పాల్గొని వ్యవసాయం గురించి చీడపీడల నివారణా గురించి మరిన్ని విషయాలను తెలుసుకున్నారు.

మహిళలపై ఆగని అకృత్యాలు

'మహిళలు, బాలికలపై అకృత్యాలు నివారించేందుకు, మహిళల మిస్సింగ్‌ను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకున్నాం. శక్తీ టీములు ఏర్పాటు చేశాం. కాలేజీలు, డయల్ 100/112 హెల్ప్‌లైన్ నంబర్లపై మహిళలు, బాలికలు, విద్యార్థినిలకు అవగాహన కల్పించాం. ప్రతి విద్యా సంస్థ వద్ద నిఘా ఏర్పాటు చేశాం' ఇవి పోలీసు అధికారులు చెప్పే మాటలు. 'స్త్రీల రక్షణ కోసం నిర్భయ, మానవ అక్రమరవాణా నిరోధక, వరకట్న నిషేధం, గృహ హింస నిరోధక చట్టాలను తీసుకు వచ్చాం' ఇవి పాలకులు చెప్పే మాటలు. అకృత్యాలు మాత్రం ఆగడం లేదు. మహిళలపై జరుగుతున్న నేరాలు కలవరపరస్తున్నాయి. 2024వ సంవత్సరంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, మిస్సింగ్‌లకు సంబంధించి జిల్లాలో 980 కేసులు నమోదయ్యాయి. అంటే రోజుకు సగటున 2.68 మంది మహిళలు వీటి బారిన పడుతున్నారు.

ఈ నెల 27న బందరులో జరిగిన సంఘటన పరిశీలిస్తే ఇల్లు, రోడ్డు, ఎక్కడా మహిళలకు రక్షణ లేదని తేటతెల్లం అవుతుంది. బందరు నగరపాలక సంస్థ పరిధిలోని కాసానిగూడెం ప్రాంతంలో ఇంటి నుంచి దుకాణానికి వెళుతున్న ఎనిమిదో తరగతి బాలికను మోటర్‌బైక్‌పై వచ్చిన ఇద్దరు యువకులు అడ్డుకున్నారు. కాళ్ల చేతులు కట్టేసి అరవకుండా నోరునొక్కి పంపులు చెరువు వెనుక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. ఆ ఇద్దరు యువకులతో పాటు అక్కడున్న మరో ఇద్దరు యువకులు పదమూడేళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఏడ్చుకుంటూ ఇంటికి వస్తున్న బాలికను వివరాలడిగి

తెలుసుకుని బంధువులు, కుటుంబ సభ్యులు వెంటనే పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. మూడు రోజులు సర్వజనీనాస్పత్రిలో బాలికకు చికిత్స అందించారు. ఈ ఘటనపై తల్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు దోషులను కఠినంగా శిక్షించాలని రామానాయుడుపేట సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. గంజాయి, మత్తు పదార్థాల కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుందని విమర్శించారు. మత్తు పదార్థాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. అయితే బందరులోని పంపుల చెరువు వెనుక నిర్మానుష్య ప్రాంతం అసాంఘీక శక్తులు ఎప్పటి నుంచో అడ్డాగా ఉపయోగించుకుంటున్నాయనే చర్చ ఉంది. అసాంఘీక శక్తులను గుర్తించి వారికి పోలీసులు ముందస్తు హెచ్చరికలు జారీ చేయకపోవడంతోనే ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ క్రమంలో మహిళలు రక్షణకు పోలీసు బీట్లను పెంచాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. అవనిగడ్డకు చెందిన రెండున్నర సంవత్సరాల దివ్య పదిహేను రోజులుగా కనిపించడం లేదు. బాలిక తండ్రి ఆవుల గోపి అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 15 రోజుల క్రితం స్టేషన్‌లో కేసు మిస్సింగ్ కేసు నమోదైంది. ఇప్పటికి బాలిక అచూకిని పోలీసులు కనిపెట్టలేకపోయారు. బాలిక తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. కేసు విచారణకు సమర్ధవంతమైన అధికారులను నియమించాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు. రెండు ఘటనల్లో వాస్తవాలు ఇలా ఉన్నాయి. మహిళలపై ఘోరాలను అరికట్టడంలో పాలకులు, అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని చాటుతున్నాయి. తీసుకొచ్చిన చట్టాలు మహిళలను అఘాయిత్యాలనుంచి రక్షించేవిగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

- డి.ఎస్.ఆర్.వి.ప్రసాద్

ఎన్నికల వాగ్దానాల అమల్లో విఫలం

మండల పరిషత్ సమావేశంలో విమర్శల వెల్లువ

ప్రజాశక్తి - కంచికచర్ల: కూటమి ప్రభుత్వం ఎన్నికలలో చేసిన వాగ్దానాలు ఎక్కువ శాతం అమలుపరచటంలో విఫలం అయిందని కంచికచర్ల మండల పరిషత్ అధ్యక్షులు షేక్ మలక బషీర్, ఉపాధ్యక్షులు బండి మల్లికార్జునరావు, జిల్లా పరిషత్ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి విమర్శించారు. శనివారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ అమలుపరచకుండా, తమకు తెలియకుండానే తెలుగుదేశం నాయకులు అధికారిక కార్యక్రమాలను చేపడుతున్నారని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలు అమల్లో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేసిన కూటమి ప్రభుత్వం, ట్రూ అప్ చార్జీలతో విద్యుత్ బిల్లులను సామాన్య చెల్లించలేని విధంగా పెంచిందని, తక్షణమే పెంచిన చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

షాపింగ్ కాంప్లెక్స్‌కు బహిరంగ వేలం నిర్వహించాలి : ఎంపిటిసి

మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దెల విషయంలో జరుగుతున్న అవినీతి అవకతవకలపై, మండల ఆదాయానికి జరుగుతున్న నష్టంపై సమావేశం చర్చించి తగు నిర్ణయం

సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

తీసుకోవాలని బిఎస్పీ ఎంపీటీసీ బర్రె ఉదయ్ కిరణ్ సమావేశాన్ని కోరారు. మూడు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఈషాపులకు కేవలం 1700 నుంచి 2000 రూపాయలు నామమాత్రపు అద్దెలు చెల్లిస్తున్నారని, మండల పరిషత్ కు షాపుల ద్వారా సరైన ఆదాయం రావాలంటే తిరిగి బహిరంగ వేలానికి వెళ్లాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు షాపుల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు బండి మల్లికార్జున రావు వివరణఇస్తూ అద్దెల విషయంలో పాలకవర్గం ఎటువంటి అవినీతికి తావు లేదన్నారు. మండల పరిషత్ ఆదాయం పెంచేందుకు కమిటీ వేసి, తగు నిర్ణయం తీసుకొని ముగింపు పలుకుతామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బి ఎం లక్ష్మి కుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగలేటి మాధవి, సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - వత్సవాయి : జాతీయ స్థాయిలో ఢిల్లీలో నిర్వహిస్తున్న రాకెట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైన పెనుగంచిప్రోలు తూర్పు బజారుకు చెందిన తరగతి రానా ప్రతాప్, గణేష్‌కు వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ అభినందించారు. ఢిల్లీ వెళ్లేందుకు వారికి ఆర్థిక సహాయం అందజేశారు. జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటాలని సూచించారు. వైసిపి మండల అధ్యక్షులు కనకపూడి భాస్కరరావు డైరెక్టర్ బెజవాడ శ్రీనివాసరావు, ఉప సర్పంచి బాడిశ పాపారావు, నాయకులు కార్లు గోపయ్య, ముండ్లపాటి శ్రీకాంత్, రాము అజయ్, గుర్రాల గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత స్థాయికి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలం పుత్రేల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం తయారుచేసిన స్టడీ మెటీరియల్‌ను విస్సన్నపేటకు చెందిన దాత కె.వి.నాగేశ్వరరావు (వైభవ్ జ్యువెలరీ అధినేత) సహకారంతో 51 మంది విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ విద్య ద్వారానే బంగారు భవిష్యత్తు ఉంటుందని సమాజంలో విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బిసిహెచ్.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సౌభాగ్యం, విసన్నపేట మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.చంటిబాబు, ఎ.మురళి యుటిఎఫ్ నాయకులు ఆర్ శ్రీనివాసరావు కె.చైతన్య పి.రామకృష్ణారెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకూ పరిష్కారం : తహశీల్దార్

ప్రజాశక్తి - విస్సన్నపేట : తాతకుంట్ల గ్రామంలో శనివారం తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఎవరు అధర్య పడవద్దని భూమి పట్టాదార్ పాస్ పుస్తకాల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చేస్తామని తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి రైతులకు హామీ ఇచ్చారు. విస్సన్నపేట మండలంలో రెవెన్యూ సదస్సులు దిగ్విజయంగా శనివారంతో పూర్తి చేశారు. అమ్మకాలు కొనుగోలు జరిగేటప్పుడు కొన్ని తప్పులు పడిఉంటాయని అన్నారు. వాటన్నిటికీ రెవిన్యూ అధికారులు తరఫున పరిష్కారం చేస్తామన్నారు. ఇప్పటివరకు మండలం మొత్తం 11 రెవెన్యూ సదస్సులు పెట్టి రైతులు సమస్యలు తెలుసుకున్నామని వాళ్ల సమస్యలు పరిష్కారం దిశగా పనిచేస్తామన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి - విసన్నపేట : విసన్నపేట మండలం పరిధిలో నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు నిర్వహించారు. ఈ దాడులలో వేమిరెడ్డిపల్లి తండా లో 1350 లీటర్ల బెల్లం ఊట,తాతకుంట్ల గ్రామంలో 1000 లీటర్ల బెల్లం ఊట, చంద్రుపట్ల తండాలో 700 లీటర్ల బెల్లం ఊట, బెల్లం ఊట ధ్వంసం చేశారు.ఎవరైనా నాటు సారా తయారు చేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ- జె. శ్రీనివాస్ హెచ్చరించారు.

భూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-గంపలగూడెం: మండల వ్యాప్తంగా ఉన్న రైతుల భూ సమస్యల పరిష్కారానికి సత్వర కషి చేస్తామని, గంపలగూడెం తాసిల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి తెలిపారు. శనివారం గొల్లపూడి గ్రామంలో ఆ గ్రామ విఆర్‌ఓ జై రవికుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. రైతుల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

తప్పులను సవరించండి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎస్‌సి వర్గీకరణ అంశంపై కులగణనలో భాగంగా వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన కులగణన జాబితాలలో తప్పులు దొర్లినందున వాటిని సవరించాలని కోరుతూ జగ్గయ్యపేట మండలం రెవెన్యూ తహశీల్దార్ మనోహర్‌ను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.

వ్యవసాయ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మద్దులపర్వ రైతు సేవా కేంద్రంలో రబీ సీజన్‌లో సాగు చేసిన పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, సస్య రక్షణ చర్యలు, వాడవలసిన ఎరువులపై జిల్లా వనరుల కేంద్రం, జిల్లా సహాయ వ్యవ సాయ సంచాలకులు పి. మోనీషా రైతు సేవా కేంద్ర సహాయకులకు శిక్షణ ఇచ్చారు. మోనీష మాట్లాడుతూ మొక్కజొన్న, వరి లో సస్య రక్షణా చర్యలు గురించి వివరించారు. విస్సన్నపేట సహాయ వ్యవసాయ సంచాలకులు కె. శశికళ మాట్లాడుతూ రబీలో సాగు చేసిన ప్రతి రైతును ఈ పంట లో నమోదు చేయాలని, రసాయనిక పురుగుమందులు వాడకం తగ్గించాలన్నారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి

నందివాడ మండలంలో మాట్లాడుతున్న ఎంఇఓ శ్రీనివాసు

పమిడిముక్కలలో మాట్లాడుతున్న రజనీకుమార్

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక భవిత కేంద్రంలో అంధుల అక్షరశిల్పి లూయిస్ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ విజయ్ మాట్లాడుతూ అంధులకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన లూయిస్ బ్రెయిలీ జీవిత చరిత్రను తెలుసుకోవాలన్నారు. అంగవైకల్యం అవరోధం కాదు, అడ్డంకులను అధిగమించే విధంగా దివ్యాంగులను సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రోత్సహించి వారిని ప్రగతి వైపు నడిపించగలిగితే మంచి ఫలితాలు చూడటానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పిలు ఎం.కె నీలాంబరం, షేక్ ఫాజిల్ల, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నందివాడ : నందివాడ మండలంలోని తమిరిశ భవిత కేంద్రంలో అంధుల అక్షరశిల్పి లూయిస్ బ్రెయిలీ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ-1 శ్రీనివాసు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రత్న సునంద, ఐఇఆర్‌పిలు రమణమ్మ, శిరీష, అనిత, సిడబ్ల్యూఎస్ఎన్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురం పాఠశాలలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ సందర్భంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐఆర్‌టి ఉపాధ్యాయులు రజిని కుమార్ మాట్లాడుతూ మంటాడ, గురజాడ గ్రామాల నుండి అంధ విద్యార్థులు కపిలేశ్వరపురం వచ్చి విద్య నేర్చుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే వార్దానమ్మ తదితరులు పాల్గొన్నారు

భవిత కేంద్ర సేవలు ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : మండల పరిషత్ ఆవరణంలోని భవిత కేంద్రంలో శనివారం ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి- 2 ఆర్ .కమల పాల్గొని ప్రత్యేక అవసరాలు గల పిల్లలు కూడా చదువుకోవడం ద్వారా మంచి ఉద్యోగాలు సాధించవచ్చు అన్నారు. భవిత కేంద్ర సేవలను ఉపయోగించుకోవాలని చెప్పారు. విజయవాడ జిజిహెచ్ సదరం కోఆర్డినేటర్ చార్లెస్ పాల్గొని విభిన్న ప్రతిభావంతులకు మరి ముఖ్యంగా దష్టిలోపం, అంధులు చదువుకుంటే వారికున్న అవకాశాలను తల్లిదండ్రులకు తెలియజేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సిల్వర్ జూబ్లీ హెచ్ఎం ఝాన్సీ, ప్రత్యేక అవసరాలు గల బాలలు తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని రిసోర్స్ టీచర్స్ పి. శ్రీనివాసరావు, ఎస్ రోజా రాణి నిర్వహించారు.

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

వేతనాలు చెల్లించాలని వినతి

పెనమలూరు : తాడిగడప మున్సిపాలిటీ తడి పొడి చెత్త వ్యాన్ డ్రైవర్లకు జనవరి నెల మూడో నెల వచ్చినా ఇంతవరకు జీతాలు వేయకపోవడం బాధాకరమని సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు అన్నారు. ఇప్పటికే తేదీలు చెప్పి ఇప్పటికీ జీతాలు వేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.సంక్రాంతి పండగ నాటికి జీతాలు వేయకపోతే 16న సమ్మె చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండలం సిఐటియు నాయకులు ఎస్కే మస్తాన్వలి, తడి పొడి చెత్త వ్యాన్ డ్రైవర్ల సిఐటియు అధ్యక్షులు నేరెళ్ల, తడి పొడి చెత్త వ్యాన్ డ్రైవర్ల సిఐటి కార్యదర్శి ,, నరేంద్ర, నరసింహారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ఉపయోగాలపై అవగాహన

ప్రజాశక్తి మైలవరం : హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలను రక్షించుకోవచ్చని మైలవరం సర్కిల్ సీఐ దాడి చంద్రశేఖర్ అన్నారు. హెల్మెట్ వాడటం వల్ల ఉపయోగాల గురించి శనివారం స్థానిక ఎల్బీఆర్ సీఈ కళాశాల వై జంక్షన్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులచే హెల్మెట్లను కొనుగోలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి మైలవరం : మైలవరంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త అట్లా శ్రీరాములు శనివారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మైలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు లంక లి తీష్ మతుని కుటుంబ సభ్యులను పరామర్శించే 5 వేల రూపాయలను అందజేశారు. తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక వియస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం పాఠశాలలో 1972,1973,1974,1975 సంవత్స రాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు స్వర్ణోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ సమావేశంలో పాఠశాల పూర్వవిద్యార్థుల మరియు పాఠశాల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 60మంది పూర్వ విద్యార్థులు , 7 బ్రదర్స్ పాల్గొన్నారు. ఆయా పాఠశాలు నేర్పిన ప్రేమ - సేవా అనే మోటోతో పనిచేస్తామని , సమాజాభివద్ధికి తమ వంతు సాయం చేస్తామని వారు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమం ఆద్యాంతం ఉల్లాసంగా, ఉత్సాహం గా నడిచింది. హాజరైన ప్రతి ఒక్కరు సంతోషంగా గడిపారు. ఆనాటి విద్యార్థులకు చదువు చెప్పిన అప్పటి గురువులు, నాటి పాఠశాల ప్రిన్సిపాల్స్ లను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్

సంతోష్ కుమార్, పాఠశాల నిర్వాహక బ్రదర్స్ రెవ. బ్రదర్. జాకోబ్ , రెవ. బ్రదర్. కె.యం. జోసెఫ్, రెవ. బ్రదర్. జయకో , రెవ. బ్రదర్. బాలశౌరి, రెవ. బ్రదర్. సంతోష్ కుమార్, పాఠశాల మొదటి విద్యార్థి తిరుమల తోడర్ మల్, ప్రముఖ సినీ ప్రొడ్యూసర్ కెయల్ నారాయణ, ప్రముఖ పారిశ్రామిక వేత్త యం. సురేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన భూములు అన్యాక్రాంతం తెలియదా..?

- మండలి బుద్ధప్రసాద్‌కు సింహాద్రి ప్రశ్న

ప్రజాశక్తి-మోపిదేవి : గడచిన అయిదేళ్లలో మోపిదేవి దేవస్థానంలో అనేక అవకతవకలు జరిగాయని, వాటిపై విచారణ చేయిస్తానని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నేడు దేవస్థాన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్న పట్టించుకోకపోవడం తగదని, ఈ భూముల అన్యాక్రాంతంపై ఏమి సమాధానం చెబుతారని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ధ్వజమెత్తారు. శనివారం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం సింహాద్రి రమేష్ బాబు స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి దాదాపుగా 15 కోట్ల డిపాజిట్లు తీసుకు వచ్చి అభివద్ధి చేస్తే అవినీతి జరిగిందని బుద్ధప్రసాద్ ఆరోపించారని కానీ హైకోర్టు తీర్పు మేరకు ఉండాల్సిన 7 ఎకరాల 59 సెంట్ల ఆలయ భూమి విషయంలో మాత్రం నోరు మెదపటం లేదన్నారు. ఆలయ భూమి విషయంలో జిల్లా సర్వేయరు 4ఎకరాల 80 సెంట్ల భూమిని అధికారికంగా

చూపించారని, కనీసం ఆ భూమినైనా కాపాడుతున్నారా అంటే అదీ లేదని, మీకు సంబంధించిన వారికి కొంత వదిలి వేశారని ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని అందులో వాస్తవాలు ఏమిటో నిగ్గు తేల్చాలని సింహాద్రి డిమాండ్ చేశారు. బుద్ధప్రసాద్ చెప్పే మాటలకు చేసే పనులకు సంబంధం లేదని నియోజకవర్గంలో ప్రకతి వనరుల దోపిడీ అని గోల చేశారని, కానీ నేడు రేవులో తవ్వేది మొత్తం ఆయన కుటుంబ సభ్యుల కనుసన్నల్లో నేనని రమేష్ బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాగాయతిప్ప సర్పంచ్ గరికపాటి వెంకటేశ్వరావు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తంబి ఉత్సవాల నవదిన ప్రార్థనలు ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు : జనవరి 13 నుండి 15 వరకు జరిగే బ్రదర్ జోసఫ్ తంబి 80 వర్ధంతి తిరునాళ్ల సందర్భంగా శనివారం గన్నవరం ఆర్‌సిఎం చర్చ్ గురువులు పసల తోమాస్, వికార్ ఫోరేన్‌లు పతాకావిష్కరణ చేసి నవదిన ప్రార్థనలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాదర్ తోమస్ సందేశం ఇస్తూ తంబి దేవుని ప్రేమను గురించి బోధించి ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు చేశారన్నారు. నవదిన ప్రార్థనలలో పుణ్య క్షేత్రం డైరెక్టర్ జోసఫ్ పాలడుగు, విచారణ గురువులు అభిలాష్ సహాయ గురువులు, ఇతర గురువులు, మట వాసులు, కన్య స్త్రీలు సంఘస్తులు భక్తులు పాల్గొని తంబి తిరునాళ్ళు ఘనంగా జరగాలని ప్రార్థనలు చేశారు.

7న పాదయాత్ర జయప్రదం చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - కోడూరు : అవనిగడ్డ నుంచి కోడూరు వరకు ఉన్న ప్రధాన రహదారి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో జనవరి 7వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కోడూరు ప్రధాన సెంటర్ నుంచి అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయం వరకు చేపడుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం కోడూరు లోని పేర్ల సుబ్బారావు ఇండోర్ స్టేడియం వద్ద సిపిఎం నాయకులు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం కోడూరు మండల కార్యదర్శి పోలాబత్తిన మోహన్రావు మాట్లాడుతూ దివిసీమలో మండల కేంద్రమైన కోడూరు ప్రజలకు ఉన్న ఎకైక ప్రధాన రహదారి గత 6 సంవత్సరముల నుండి పూర్తిగా శిథిలమై నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందన్నారు. పాదయాత్రలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కొప్పనాతి తాతయ్య, మెండు వెంకటకష్ణ, బత్తిన రాజగోపాల్, అంద్రాజు శంకర్రావు, సిహెచ్ దీవెనమ్మ పాల్గొన్నారు.

సినీ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగర వాసులకు ఆహ్లాదాన్ని అందించేందుకు ఏర్పాటుచేసిన సినీ బజార్ ఎగ్జిబిషన్‌ను ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు అంబటి మధుమోహన్ కృష్ణ లాంఛనంగా ప్రారంభించారు. ఒకే టికెట్‌పై సినీ బజార్, అవెంజర్స్, అవతార్ ప్రదర్శనలను ఒకే చోట ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సెలవులను కుటుంబ సమేతంగా ఈ ఎగ్జిబిషన్‌ను వీక్షించవచ్చని తెలిపారు. చుట్టుగుంట శాతవాహన కాలేజీ గ్రౌండ్స్‌లో సినీ బజార్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్‌ను సరికొత్త హంగులతో అందరినీ ఆకట్టుకునేలా ఒకే చోట సినీ బజార్, ఎవెంజర్స్, అవతార్ వంటి ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు అంబటి మధుమోహన్ కృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎగ్జిబిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో పురాతన కాలంనాటి అవతార్, అవెంజర్స్ ప్రతిమలు అబ్బుర పరుస్తున్నాయని చిన్నా పెద్దా తేడా లేకుండా అందరిని ఈ ఎగ్జిబిషన్ అలరిస్తుందని చెప్పారు. నిర్వాహకులు నందివాడ గురు గోపినాథ్ మాట్లాడుతూ జెయింట్ వీల్, కొలంబస్, టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల ఆటవస్తువులు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. స్థానిక కార్పొరేటర్ కుక్కల అనిత, కుక్కల రమేష్, కాలేజ్ కరెస్పాండెంట్ నిడుమోలు రమా సత్యనారాయణ, అజామ్, నందివాడ నాని పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల పై దాడి అమానుషం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఈలప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఈలప్రోలు గ్రామంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్లతో శనివారం ఈలప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈలప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యదర్శి కె.ఎన్ పవన్ కుమార్‌పై ఈలప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రాంగణంలో బత్తుల శ్రావణ్ కుమార్ అనే ఖాతాదారుడు చేసిన భౌతిక దాడికి నిరసనగా, సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్లతో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పి.ఎ.సి.ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్ నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలిండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె.వి.యస్ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ నిందితులపై చట్ట ప్రకారంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా ఈలప్రోలు గ్రామ సర్పంచ్ కరణం రంగారావు స్థానిక రైతులు కృష్ణమూర్తి తదితరులు హాజరై సంఘీభావం తెలిపారు. ఏ.పి.పిఎ.సి.ఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొవ్వా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బొలినేని రఘురాం, ఉపాధ్యక్షులు డి.పి.ఎస్. హనుమంతరావు, జె.రామాంజనేయులు పాల్గొన్నారు.

అంతం కాదిది ఆరంభం పుస్తకావిష్కరిస్తున్న వెంకట్రావు, తదితరులు

‘అంతం కాదిది ఆరంభం’ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమెరికా ప్రపంచాధిత్యానికి రోజులు చెల్లిపోయాయని, ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రపంచానికి అగ్రరాజ్యంగా ఉండే రోజులు అంతమయ్యాయని బండ్ల సాంబశివరావు అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహెూత్సవంలో మూడో రోజు రామోజీరావు సాహిత్యవేదికపై సాహితీ మిత్రులు ప్రచురించిన ‘మానవాళికి మహెూదయం–అంతం కాదిది ఆరంభం’ పుస్తకాన్ని ఆయన పరిచయం చేశారు. డి.పాపారావు రచించిన ఈ పుస్తకాన్ని ఎస్.వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయిత ఆర్థిక వ్యవస్థల నడతలను అధ్యయనం చేయడమే కాకుండా, ప్రపంచానికి, ప్రత్యేకంగా మానవాళికి ఆ ప్రభావాలు ఎలా ఉంటాయో వివరించారన్నారు. అమెరికా పెట్టుబడిదారీ వ్యవస్థ, దాని ప్రభావం, సామ్రాజ్యవాద ధోరణులపై గణనీయమైన విశ్లేషణ ఈ రచనలో ఉందన్నారు. అమెరికా అప్పుల సమస్యలు, దివాళా పరిస్థితులు, సామ్రాజ్యవాద విధానాల ప్రభావం ప్రపంచంపై ఎలా ఉంటుందో వివరిస్తుందన్నారు.

పుస్తక మహోత్సవంలో మూడో రోజు శనివారం రామోజీరావు సాహిత్యవేదికపై నిర్వహించిన కార్యక్రమంలో మహాకవి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం కావ్యం 75 వసంతాల ఉత్సవం నిర్వహించారు. పుస్తకావిష్కరణలు నిర్వహించారు.

35వ విజయవాడ పుస్తక మహోత్సవంలో నేటి కార్యక్రమాలు

సాయంత్రం 5 గంటలకు : పిడికిడి రామకోటేశ్వరరావు సంస్మరణ సభ, పుస్తకమహోత్సవ సంఘ గౌరవాధ్యక్షులు బెల్లపు బాబ్జీ అధ్యక్షత వహిస్తారు. పిడికిటి రామకోటేశ్వరరావు జ్ఞాపకాలు పుస్తకాన్ని తానా పూర్వాధ్యక్షులు కోమటి జయరాం ఆవిష్కరిస్తారు. మొదటి ప్రతిని పుస్తకమహోత్సవ సంఘం పూర్వాధ్యక్షులు డి.అశోక్ కుమార్ స్వీకరిస్తారు.

సాయంత్రం 5:45 గంటలకు : ఆరుద్ర శతజయంతి సభ. తెలకపల్లి రవి, ఈశ్వర్ రెడ్డి వక్తలుగా పాల్గొంటారు.

సాయంత్రం 6:30 కు : భానుమతీ రామకృష్ణ శతజయంతి సభ, డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి అధ్యక్షత వహిస్తారు. రెంటాల జయదేవ, రంగావఝ్ఝల భరధ్వాజ, వాడ్రేవు వీరలక్ష్మి వక్తలుగా పాల్గొంటారు.

సాయంత్రం 7.15 కు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ పుస్తక ఆవిష్కరణ సభ. రతన్ టాటా బాలల ప్రతిభా వేదికపై సాయంత్రం 5 గంటల నుండి 7–30 గంటల వరకు – మిమిక్రీతో కథ చెప్పడం.

నవమల్లెతీగ సంచికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవమల్లెతీగ మాసపత్రిక జనవరి సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 2025 నూతన సంవత్సరంలో వెలువడ్డ నవమల్లెతీగ మాసపత్రిక తొలిసంచిక ఆవిష్కరణ విజయవాడ, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవం – 125వ స్టాలులో జరిగింది. ఈ ఆవిష్కరణలో సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యేమినేని వెంకటరమణ, సుప్రసిద్ధ కవి బంగార్రాజు కంఠ, 64 కళలు డాట్ కామ్ సంపాదకులు కళాసాగర్, చిత్రకారులు ఉప్పరాపల్లి వేణుగోపాల్, రచయిత డాక్టర్ వి.శ్యామ్, సంపాదకుడు కలిమిశ్రీ పాల్గొన్నారు.

కార్టూనిస్టు, రచయిత భువన్‌కు సంతాపం

భువన్‌కు సంతాపం తెలుపుతున్న కార్టూనిస్టులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సుప్రసిద్ధ రచయిత, కార్టూనిస్టు భువన్ (ఎం.వి.జె. భువనేశ్వరరావు) మరణ వార్త విని కార్టూనిస్టు మిత్రులు విజయవాడలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవం బాలల వేదికపై తమ సంతాపాన్ని తెలిపారు. రచయితగా, కార్టూనిస్టుగా, కాలమిస్టుగా సాహిత్యరంగంలో కృషి చేస్తున్న భువన్ వృత్తిరీత్యా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్లో మేనేజర్ హోదాలో సేవలందిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. భువన్ కథలు, కార్టూన్లు అన్ని తెలుగు పత్రికల్లో అచ్చయ్యాయి. ఆయన కథల పుస్తకం ఇటీవలే కన్నడంలోకి అనువాదమయింది. తండ్రి పేరుతో కథలు, కార్టూన్లపోటీ ప్రతి యేటా నిర్వహిస్తూ ఎంతోమందిని ప్రోత్సహిస్తున్నారు. కార్టూనిస్టులు కలిమిశ్రీ, బాచి, రావెళ్ళ, కళాసాగర్, నాగిశెట్టి, పద్మదాసు, వేణుగోపాల్ వారి సేవల్ని, వారి జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుని సంతాపాన్ని తెలిపారు.

బ్లూమింగ్ డేల్ స్కూల్లో సైన్స్ ప్రదర్శన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంపొందించుకుని, గొప్ప శాస్త్రవేత్తలు కావాలని ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు అన్నారు. పోరంకిలోని బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎక్సపోటేన్షియల్ పేరుతో సైన్స్ ప్రదర్శన శనివారం జరిగింది. ఈ ప్రదర్శనను పొట్లూరి భాస్కరరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ అద్భుత నైపుణ్యత ఉంటుందని అన్నారు. పాఠశాల స్థాయి నుండే సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకుని ప్రతి అంశాన్ని పరిశీలనాత్మక దృష్టితో చూడాలని అపుడే విద్యార్థులు. శాస్త్ర వేత్తలు అవుతారని అన్నారు. విద్యార్థులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్న తల్లిదండ్రులను, గురువులను, విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యాసంస్థను మరువకూడదన్నారు. బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ ఎ.విజయబాబు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాలపై కూడా ఆసక్తి కలిగించాలనే ఉద్దేశంతో విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు స్వయంగా సైన్స్, అంతరిక్ష పరిశోధనా అంశాలను నమునాలతో ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సైన్స్ ప్రదర్శనను ప్రారంభించిన భాస్కరరావు

విద్యార్థులు తమ పరిశోధనలను తల్లి దండ్రులకు చక్కగా వివరిస్తున్న విధానం బాగుందని అన్నారు. నేటి విద్యార్థులే భావిభారత శాస్త్ర వేత్తలను ఈ అంశంతోనే విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ హర్ సిమ్రాన్ కౌర్ కపాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మంత్రికి ఆహ్వాన పత్రం అందజేస్తున్న నిర్వాహకులు

10 నుండి ప్రాపర్టీ షో

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు నగరంలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో క్రిడాయి ప్రాపర్టీ షో జరుగుతుందని అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి రాంబాబు తెలిపారు. ప్రాపర్టీ షోకు హాజరుకావాల్సి రాష్ట్ర మంత్రి పి.నారాయణకు శనివారం ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నామని, మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు క్రెడాయి అధ్వర్యంలో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రదర్శనలో రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు బిల్డింగ్ మెటీరియల్ సంశ, ఫర్నిచర్, వివిధ స్టాల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బంది పవన్ కుమార్, తుమ్మల వంశీ కృష్ణ, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

విజయవాడ : ఎంకె బేగ్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల, అజిత్ సింగ్ నగర్, విజయవాడ–15 వేదికగా ప్రారంభమైన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పెద్ద పీట వేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సాంకేతిక సౌకర్యాలను కల్పించి, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతామన్నారు. తమ సెంట్రల్ నియోజకవర్గంలోని నగరపాలక సంస్థ పాఠశాలల్లో ప్రయోగశాల లకు అవసరమైన సైన్సు పరికరాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా సైన్సు అధికారి డాక్టర్ మైనం హుస్సేన్ మాట్లాడుతూ మన జిల్లాకు 2014 నుండి 2017 వరకు వరుసగా దక్షిణ భారత స్థాయిలో బుక్ ప్రైజ్ అవార్డులు లభించాయని వివరించారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బొండా ఉమా

ప్రస్తుత జిల్లా స్థాయి ప్రదర్శనలో సింగిల్ విభాగంలో 37, గ్రూపు విభాగంలో 40, టీచర్ విభాగంలో 20 ప్రాజెక్టులు ప్రదర్శనలో పాల్గొన్నాయని తెలిపారు. వీటిలో నుండి ప్రతి విభాగంలో రెండు చొప్పున మొత్తం 6 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికవుతాయని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడిన మన జిల్లా ప్రాజెక్టులు జాతీయ స్థాయికి కూడా ఎంపికై బహుమతులు సాధించి మన ఎన్‌టిఆర్ జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు సాంబశివరావు, వెంకటరత్నం, ఎంకె బేగ్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరసా వెంకటేశ్వరరావు పాల్గొని వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడారు. సాయంత్రం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన 6 ప్రదర్శనలకు సంబంధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, గైడ్‌టీచర్స్‌కు సర్టిఫికెట్లు అందించి అభినందనలు తెలిపారు.

తెలుగులో ఉత్తర్వుల నిర్ణయంపై హర్షం

విజయవాడ : అన్ని ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలు, ఉత్తర్వులూ ఇంకనుండి తెలుగులో ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయిస్తూ ఆదేశాలివ్వటం పట్ల ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జి.వి.పూర్ణచందు హర్షం ప్రకటించారు. ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలు చేసిన విజ్ఞాపనను మన్నిస్తూ మహాసభలు జరిగిన మూడు రోజులకే ప్రభుత్వం సానుకూలంగా స్పందించటం గర్వకార ణంగానూ ఉందన్నారు. మహాసభలో మొత్తం 18 తీర్మా నాలు చేసింది. వాటిలో పాలనాపరంగా చేపట్ట వలసిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు సహకరి స్తామని రాష్ట్రమంత్రులు కందుల దుర్గేష్, సత్యప్రకాశ్ యాదవ్ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.